# అంటరాని వసంతం

## విమర్శనాత్మక పరిశీలన

డా. సామాన్య



**డా. సామాన్య:** చిత్తూరు జిల్లా మదనపల్లెలో జననం. తొలుత చిత్తూరులో చదివారు. నెల్లూరులో గ్రాడ్యుయేషన్ పూర్తయింది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పోస్టుగ్రాడ్యుయేషన్ చేశారు. ఎం.ఏ. తెలుగులో స్వర్ణపతకం సాధించారు. అక్కడే 'అంటరాని వసంతం–విమర్శనాత్మక పరిశీలన' పేరుతో ఎమ్.ఫిల్ డిగ్రీ కోసం పరిశోధనా వ్యాసం సమర్పించారు. ఆ తర్వాత 'తెలుగు ముస్లిం రచయితలు–సమాజం–సంస్కృతి'పై పిహెచ్‌డి చేసి డాక్టరేట్ పట్టా పొందారు. కథ, కవిత్వం, వ్యాసం మొదలయిన ప్రక్రియల్లో రచనలు చేస్తున్నారు. రచనలో ఉండాల్సిన సౌందర్యాత్మక విలువల పట్ల ప్రత్యేకమైన శ్రద్ధ చూపుతారు. ఆ దృష్టితో ఎమ్.ఫిల్ పరిశోధనా గ్రంథంలో 'అంటరాని వసంతం'లోని రచనాశిల్పం మీద విపులమైన విశ్లేషణ చేశారు. ఒక రచన కళాత్మకతని సంతరించుకోవడం వెనుక ఉన్న సృజనాత్మక విలువల్ని అంచనా వేయడం సామాన్య అధ్యయన అభిరుచికి నిదర్శనం. శిల్పనైపుణ్యం ఎంతటి ప్రాధాన్యతాంశమో తెలిసినందునే ఆమె రాసిన ప్రతి కథ ఒక కళాఖండంగా భాసిల్లు తోంది. ఏ ఇతివృత్తాన్ని ఎంచుకున్నా దానికో నిర్దిష్ట కళారూపాన్ని ఇవ్వడానికి ఇష్టంగా ప్రయత్నిస్తారు. పరిపూర్ణత పట్ల ఈ తపన సామాన్య ఎమ్.ఫిల్ సిద్ధాంత గ్రంథంలోనూ కనిపిస్తోంది. అచ్చులో సామాన్య తొలి రచన ఈ పుస్తకం.

# అంటరాని వసంతం

## విమర్శనాత్మక పరిశీలన

డా. సామాన్య

పాలపిట్ట బుక్స్
హైదరాబాద్

**ANTARANI VASANTAM**
**VIMARSANATMAKA PARISEELANA**

by **Saamaanya**
Cell : 97756 00900
gandavarapusamanya@gmail.com

© Writer

| | | |
|---|---|---|
| Cover Design | : | Naseer Shaik |
| First Edition | : | January 2012 |
| For Copies | : | Palapitta Books<br>16-11-20/6/1/1<br>403, Vijayasai Residency<br>Saleem Nagar, Malakpet<br>Hyderabad - 500 036<br>palapittabooks@gmail.com<br>Phone: 040-27678430 |
| Printed at | : | Charita Impressions<br>Azamabad,<br>Hyderabad<br>Ph.040-2767 8411 |
| Price | : | **Rs. 70/-** |

# అరుదయిన పరిశోధన

తెలుగు సాహిత్యచరిత్రని మలుపు తిప్పింది దళిత ఉద్యమం. ఆ ఉద్యమ నేపథ్యంలో వచ్చిన విశిష్ట నవల 'అంటరాని వసంతం'. రచయిత జి.కళ్యాణరావు విరసం నేత. విప్లవ దృక్పథం లోంచి దళిత సమస్యకు పరిష్కారం చూపడం ఈ నవల ప్రత్యేకత. తొలుత ఈ నవల ఏప్రిల్ 2000 సంవత్సరంలో ప్రచురితమైంది. ఇప్పటి వరకు అయిదు ముద్రణలు పొందింది. ఈ నవలని అల్లాడి ఉమ, ఎం.శ్రీధర్‌లు ఆంగ్లంలోకి అనువాదం చేశారు. 'అన్‌టచ్‌బుల్ స్ప్రింగ్' శీర్షికన ఓరియంట్ బ్లాక్‌స్వాన్ పబ్లిషర్స్ 2010లో ప్రచురించారు.

ఈ నవలపై 2001లో 'అంటరాని వసంతం-విమర్శనాత్మక పరిశీలన' శీర్షికన ఎమ్.ఫిల్ డిగ్రీ కోసం సామాన్య హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయంలో పరిశోధన చేశారు. ఆచార్య కె.కె.రంగనాథాచార్యులు పర్యవేక్షకులుగా వ్యవహరించారు. వారి మార్గదర్శకత్వం కారణంగా ఈ సిద్ధాంత గ్రంథం ఎంతో ప్రామాణికంగా రూపొందింది. పరిశోధనకు ఉండాల్సిన మౌలిక లక్షణాల్ని ఎక్కడా విస్మరించలేదు. సాహిత్యపరిశోధనలో, విమర్శలో నిర్దిష్టమైన దృక్పథం కలిగిన ఆచార్యుల గైడెన్స్ ఏవిధంగా ఉపకరిస్తుందో చెప్పడానికి తార్కాణంగా నిలిచే రచన ఇది. ఈ నవలపై ఇదే తొలి సిద్ధాంత గ్రంథం.

'అంటరాని వసంతం' నవలని కూలంకషంగా చర్చించిన రచన ఇది. అయిదు అధ్యాయాల్లో వున్న ఈ గ్రంథం అకాడెమిక్ ప్రమాణాల్ని ఉన్నతీకరించింది. నవలావిమర్శలో ఉదాత్తమైన విలువల్ని

పాటించింది. నవలలోని ఇతివృత్తాన్ని, ఆ ఇతివృత్తానికి భూమికగా ఉన్న నేపథ్యాన్ని సవివరంగా చర్చించింది. నవలలోని రచనాశిల్పం మీద ప్రత్యేకదృష్టి నిలిపి సాధికారికంగా విశ్లేషించడం ఈ సిద్ధాంత వ్యాసం ప్రత్యేకత. ఎంచుకున్న వస్తువుకు కళారూపం ఇవ్వడంలో రచయిత సాధించిన విజయాన్ని సోదాహరణంగా నిరూపించడమే సామాన్య పరిశోధనలోని సాఫల్యం. సామాన్య ఉపయోగించిన పదజాలం విమర్శనా పరిభాషకు ఓ అందాన్ని ఇచ్చింది. దళిత సాహిత్య విమర్శ విస్తృతికీ, తెలుగు నవలా విమర్శ ఉన్నతికీ ఉపకరిస్తుందీ రచన.

ఈవిధంగా యూనివర్సిటీలో జరిగే తెలుగు పరిశోధనల్లో అత్యంత అరుదయిన, ప్రామాణికమయిన, ఉపయుక్తమైన పరిశోధనా గ్రంథంగా నిలిచిందీ రచన. ఇప్పటివరకు కవిత్వం, కథ, నవల, నాటకం, విమర్శ రంగాలకు సంబంధించిన రచనల్ని మా సంస్థ ప్రచురించింది. ఇప్పుడు మొట్టమొదటి సారిగా విశ్వవిద్యాలయ తెలుగు పరిశోధనల్లో అరుదయిన ఈ రచనని పాఠకుల ముందుకు తీసుకువచ్చింది.

**– పాలపిట్ట బుక్స్**

# ఈ పరిశీలన గురించి...

**వి**రసం కార్యదర్శి జి.కళ్యాణరావు రచించిన అంటరాని వసంతాన్ని విమర్శనాత్మకంగా పరిశీలించడమే నా ఎమ్.ఫిల్. పరిశోధన ఉద్దేశం. ఇక్కడ విమర్శ అంటే రచన చెప్పిన విషయాన్ని సంఘ ప్రయోజనాల దృష్ట్యా చూసి, హేతుబద్ధమైన విశ్లేషణ చేయడం. విషయాన్ని వివిధ కోణాలలో చూసి దాని ఉత్తమ విలువను చెప్పే వీలు విమర్శలో వుంటుంది. అందుకే ఈ పరిశీలనను విమర్శనాత్మక పరిశీలన అనడం జరిగింది.

విరసం వేదిక నుండి దళిత చరిత్రను, దళితవాదం పట్ల విరసం అభిప్రాయాన్ని ఏకకాలంలో చెప్పిన రచన ఇది. దళిత స్త్రీవాదాల కాలంలో విరసం ఆ విషయాల పట్ల చూపే ప్రతి స్పందనా గుర్తించతగ్గదే. అలా గుర్తించాల్సిన ప్రతిస్పందనే ఈ నవల.

ఇంతవరకు చరిత్రకారుడు ఒకే మూసలో చరిత్ర రచన సాగించాడు. ఈ చరిత్ర యావత్తూ సామాన్య మానవునికి చెందని చరిత్ర. సామాన్య మానవుడిని చరిత్ర గుర్తించలేదన్న స్పృహ, ఆధునిక చరిత్రకారులలోను, కొందరు మానవీయులలోను ఇప్పుడిప్పుడే మొదలైంది. అలాటి స్పృహతో చేసిన రచనే ఇది.

ఈ నవల మాలామాదిగల చరిత్రను చెప్పింది. ఫ్యూడల్ భూస్వామ్యాన్ని, ఆకలి, అంటరానితనం ఒకేసారి దాడిచేసిన నేపథ్యంలో మాలామాదిగల క్రైస్తవులైన ఆవశ్యక సమయాన్ని చెప్పింది. దళితుల పట్ల గాంధీ దృక్పథాన్ని విమర్శించింది. చివరిగా అస్పృశ్యతను నిర్మూలించే మార్గంగా సాయుధ పోరాటాన్ని ప్రతిపాదించింది. ఇలా ప్రతిపాదించే ముందు మాలా మాదిగలు కమ్యూనిజంలో తమ సమస్యకు పరిష్కారాన్ని ఎలా చూడగలిగారో చెప్పింది.

అంటరాని వసంతం దళిత సమస్యను చెప్పినా ఇది దళిత నవల కాదు. విప్లవ నవల. ఇంకా చెప్పాలంటే దళిత విప్లవ నవల. ఇంతవరకు దళిత సమస్యను చిత్రించిన సాహిత్యంలో ఈ నవలకొక ప్రత్యేకత ఉంది. అది ఏడు తరాల జీవితాలను చెప్పడం. దళితుల జీవితాలలో భూమి ఎంత ప్రాధాన్యతాంశమో చెప్పడం. ఈ విషయాలే నవలకు విస్తృతత్వాన్ని చేకూర్చాయి.

క్రమ చరిత్రలో సృజనాత్మక దోపిడి వంటి విషయాలను కూడా చెప్పిన రచయిత అదే చరిత్రలో, ప్రాముఖ్యత పొందిన దళిత ఉద్యమాలను మాత్రం ఒక వాక్యంతో క్లుప్తీకరించారు. చర్చకు చోటులేకుండా చేశారు. చరిత్రను చెప్పిన రచనలో ఈ లోటు పూడ్చలేనిది.

పాత్ర చిత్రీకరణ విషయానికొస్తే, కొన్ని పాత్రలు విపరీతమైన నాటకీయతకు లోనయ్యాయి. నవల మొత్తం ఒకే స్థాయిలో నడిచినా అక్కడక్కడా భావోద్వేగం శృతిమించింది. రచయిత కొన్ని పాత్రల పట్ల ఉద్దేశపూర్వకంగానే మక్కువ ప్రదర్శించాడు. దీనివల్ల పాత్ర చిత్రణలో సమతౌల్యం లోపించింది.

శిల్పం దృష్ట్యా చూస్తే ఈ నవల గుర్తించాల్సిన శిల్పం కలిగి వుంది. మొత్తం నవలంతా ఒక కావ్యంలాగా అనిపిస్తుంది. రచయితది కవితాత్మకమైన వచన శైలి.

ఇన్ని ప్రత్యేకతల దృష్ట్యా పరిశీలనావశ్యకతను పొందిన ఈ నవలలో, సంఘ ప్రయోజనాలను, కళాత్మక ప్రయోజనాలను పరిశీలించి హేతుబద్ధమైన విశ్లేషణ చేసే ప్రయత్నం జరిగింది. అలాగే నానా ప్రయోజనాలతో చూసి నవల ఉత్తమ విలువలను కట్టి చూపే ప్రయత్నం చేయడం జరిగింది. ఈ పరిశోధన ముఖ్యోద్దేశం ఇదే.

# విషయ సూచిక


1 దళిత విప్లవ వాదాలు–చారిత్రక భూమిక ............ 13

2 అంటరాని వసంతం–పరిచయం ...................... 35

3 తెలుగు సాహిత్యం–దళితులు .......................... 53

4 అంటరాని వసంతం–రచనా శిల్పం ................... 73

5 అంటరాని వసంతం–దళిత సర్వస్వం ................ 103

ముగింపు ...................................................... 119

# దళిత విప్లవ వాదాలు చారిత్రక భూమిక

*ఈ దేశంలో వీచే గాలికి కులముంది*
*తాగే నీటికి కులముంది*
*పారే పంట కాల్వకి, పండే భూమికి కులముంది*
*బడికి, గుడికి, రచ్చబండకి కులముంది*
*తినే తిండికి, ఉండే ఇంటికి కట్టే బట్టకి కులముంది*
*మాటాడే మాటకి కులముంది*
*సాహిత్యానికి, సంస్కృతికి కులముంది*
*రాజ్యానికి కులముంది, దాని చట్టానికి కులముంది*
*దేవుడికి కులముంది, దెయ్యానికి కులముంది*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=998**

* * *